TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 120 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.24.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




"శ్రీ కృష్ణ, కార్తికేయ,దత్తాత్రేయ,హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపన మహెూత్సవం
" తేదీ నవంబర్ 24,25,26, శ్రీ కిషన్ మహారాజ్ శ్రీ నవశక్తి దుర్గామాత మందిరం ఆదిలాబాద్

# పంచాయతీల్లో 50శాతంలోపే రిజర్వేషన్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికకు తెలంగాణ క్యాబినెట్ ఆవెూదం తెలుపడంతో సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్లకు విధివిధానాలను ఖరారు చేస్తూ శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జీవో నెం.46ను జారీ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతం మించకుండా రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు రొటేషన్ పద్ధతిలో సీట్లను కేటాయిస్తారు. రెండ్రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తారు. రిజర్వేషన్ల కేటాయింపు తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. స్థానిక ఎన్నికలపై ఈ నెల 24న హైకోర్టులో కేసు విచారణ ఉంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించినట్టు కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయనుంది. అలాగే విచారణ ముగించాలని కోరతారని సమాచారం. దీనిపై హైకోర్టు ఇచ్చే ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 25 లేదా 26న స్థానిక ఎన్నికల షెడ్యూలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసే అవకాశం ఉంది.

2024 కుల సర్వే ప్రకారమే బీసీ సర్పంచ్‌ల ఖరారు




బీసీ సర్పంచ్ స్థానాలకు 2024 కులగణన సర్వే ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తారు. ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌ల స్థానాలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ వార్డు మెంబర్ల రిజర్వేషన్లను 2024 కులగణన సర్వే అధారంగా నిర్ణయిస్తారు. గత ఎన్నికల్లో రిజర్వ్ చేసిన వార్డులు/గ్రామాలు అదే కేటగిరీకి మళ్లీ రిజర్వ్ చేయరాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్లను అమలు చేస్తారు. వంద శాతం ఎస్టీ గ్రామాల్లో అన్ని వార్డులు, సర్పంచ్ స్థానాలు ఎస్టీలకు మాత్రమే రిజర్వ్ చేయాలి.


ఎస్టీ రిజర్వేషన్లను మొదట ఖరారు చేసి, ఆ తర్వాత ఎస్సీలు, ఆ తర్వాతే బీసీ కేటాయింపులు చేస్తారు. మహిళా రిజర్వేషన్లను అన్ని కేటగిరీల్లో జనాభా ప్రాతిపదికగా లెక్కించి ఖరారు చేయాలి. గ్రామ పంచాయతీ వార్డుల సంఖ్య తక్కువైతే, మొదట మహిళా ప్రాధాన్యత ఆ తర్వాత లాటరీ పద్ధతి పాటించాలి. 2019 ఎన్నికల్లో అమలు కాని రిజర్వేషన్లు యథాతథంగా కొనసాగిస్తూనే, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు మొదటి సాధారణ ఎన్నికలుగా పరిగణిస్తారు. వార్డు రిజర్వేషన్ల నిర్ణయం ఎంపీడీవో, సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు ఆర్డీవోల ఆధ్వర్యంలో జరగాలి. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు రిజర్వేషన్ల ఖరారుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

24లోగా సమర్పించండి : పంచాయతీ రాజ్ శాఖ

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ రిజర్వేషన్లను పూర్తి చేసి ఈ నెల 24లోగా అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు శనివారం ఆ శాఖ డైరెక్టర్ సర్క్యులర్ జారీ చేశారు. ఖరారు కాపీలను పెన్ డ్రైవ్-రిజిస్టర్‌లో సంతకం చేసి జిల్లా గెజిట్ కాపీలు మూడు సెట్‌లతో పాటు వాటిని స్కాన్ చేసి పంపించాలని ఆదేశించింది. గెజిట్ కాపీలను జిల్లా పంచాయతీ అధికారి స్వయంగా అందజేయాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.


# పాఠశాల సమీపంలో 20 కిలోల పేలుడు పదార్థాలు..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉత్తరాఖండ్‌లోని ఓ పాఠశాల సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు లభ్యం కావడం తీవ్ర కలకలం సృష్టించింది. అల్మోరా జిల్లా సుల్త్ ప్రాంతంలోని దబారా గ్రామంలో ఉన్న ప్రభుత్వ హయ్యర్ సెకండరీ స్కూల్ పక్కన పొదల్లో 161 జిలెటిన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 20 కిలోలకు పైగా బరువున్న ఈ పేలుడు పదార్థాలు బయటపడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాష్ సింగ్ మొదటగా పొదల్లో అనుమానాస్పద ప్యాకెట్లను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రెండు పోలీసు బృందాలు అక్కడచేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఉధమ్ సింగ్ నగర్, నైనిటాల్ జిల్లాల నుంచి బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను కూడా రప్పించారు.



డాగ్ స్క్వాడ్ జరిపిన గాలింపులో పొదల్లో కొన్ని జిలెటిన్ స్టిక్స్ ప్యాకెట్లు లభించగా, మరికొన్ని 20 అడుగుల దూరంలో దొరికాయి. మొత్తం 161 జిలెటిన్ స్టిక్స్‌ను బాంబ్ స్క్వాడ్ సిబ్బంది సురక్షితంగా సీల్ చేసి భద్రపరిచారు. ఈ విషయాన్ని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ) దేవేంద్ర పించా ధ్రువీకరించారు. "దబారా గ్రామ పాఠశాల దగ్గర పొదల్లో 161 జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం చేసుకున్నాం. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టాం" అని ఆయన తెలిపారు. సాధారణంగా నిర్మాణాలు, మైనింగ్ పనుల్లో రాళ్లను పేల్చేందుకు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగిస్తారు. అయితే, ఇంత భారీ మొత్తంలో వీటిని గ్రామానికి ఎందుకు తీసుకొచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు గుర్తుతెలియని వ్యక్తులపై ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ 1908, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసు నమోదు చేశారు. లోతైన విచారణ కోసం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఎస్పి వెల్లడించారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక గేమ్ చేంజర్



వైరా :అమృత్ తెలంగాణ: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక గేమ్ చేంజర్ అని, ఈ స్కూళ్లలో చదివే పిల్లలు ప్రపంచంతో పోటీపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఖమ్మం జిల్లా వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ స్కూళ్లలో ఉపాధ్యాయులు కూడా ఇక్కడే నివాసం ఉండేలా క్వార్టర్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. వైరాలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇప్పటికే రూ.30 కోట్లను కలెక్టర్ ఖాతాకు జమ చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో ధరల పెరుగుదలకు అనుగుణంగా మెనూ, కాస్మోటిక్ ఛార్జీలను పెంచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మెనూ, 200 శాతం కాస్మోటిక్స్ ఛార్జీలను పెంచిందని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ప్రభుత్వం కృతనిశ్చయానికి వచ్చి ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరెలను ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఎన్‌పీడీసీపీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సీపీ సునీల్ దత్, జిల్లా విద్యా శాఖాధికారి చైతన్య జైన్ పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు – హాజరైన ఉపరాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంలు

శ్రీ సత్యసాయి జిల్లా, అమృత్ తెలంగాణ: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ ఆడిటోరియంలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతకుముందు స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

సత్యసాయి సేవామార్గానికి ప్రతిరూపం : ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ "సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచవ్యాప్తమయ్యాయి. సత్యసాయి సేవామార్గానికి ప్రతిరూపంగా నిలిచారు. పేదలకు నిస్వార్థ సేవలు అందించారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఆచరించారు. ఆయన ప్రపంచమంతా ప్రేమను పంచారు. లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు. తన సేవల ద్వారా ఎంతో మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించి పేదలకు వైద్యమందించారు. తమిళనాడులో తాగునీటి సదుపాయం కల్పించి ప్రజల దాహార్తిని తీర్చారు. దేశవిదేశాల్లో సత్యసాయి సిద్ధాంతాలు అమలవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో సత్యసాయి ట్రస్టు సేవలందిస్తోంది. దీనికి లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు" అని ఉపరాష్ట్రపతి తెలిపారు.

బోధనలతో కోట్ల మందిని ప్రభావితం : పుణ్యభూమి పుట్టపర్తిలో ఒక లక్ష్యం కోసం సత్యసాయి అవతరించారని సీఎం చంద్రబాబు అన్నారు. "సత్యసాయి ఒక ఉద్దేశంతో ఈ లోకానికి వచ్చి దాని కోసమే జీవించారు. మన కోసం సాయి సిద్ధాంతాన్ని ఇచ్చి వెళ్లారు. తన బోధనలతో కోట్ల మందిని ప్రభావితం చేయగలిగారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం గురించి చెప్పారు. సత్యం, ధర్మం, ప్రేమ, శాంతి, అహింసా సిద్ధాంతాలుగా నూతన అధ్యాయం ప్రారంభించారు. మానవ రూపంలో మనం చూసిన దైవ స్వరూపం శ్రీసత్యసాయి. శతజయంతి సందర్భంగా ఆయన సేవలు స్మరించుకుందాం. 1960లో బాబా స్థాపించిన శ్రీసత్యసాయిబాబా సంస్థలతో సేవలకు ఒక రూపం వచ్చింది. తన మహిమలతో అన్ని మతాలు ఒక్కటేనని ప్రత్యక్షంగా నిరూపించారు.

సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. వివిధ దేశాల అధినేతలు వచ్చి ఆయన్ను దర్శించుకున్నారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయిబాబా ట్రస్టు ద్వారా సేవలను ప్రపంచవ్యాప్తం చేశారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా నిస్వార్థ సేవలకు నిలువెత్తు రూపమయ్యారు. 102 సత్యసాయిబాబా పాఠశాలల్లో 60 వేల మంది చదువుతున్నారు. ట్రస్టు ఆసుపత్రుల ద్వారా రోజుకు 3000 మందికి పైగా రోగులకు



చికిత్స అందుతోంది. ప్రజల దాహార్తి తీర్చడానికి రూ.550 కోట్లు ఖర్చు పెట్టి నీరందించారు. 7.50 లక్షల మంది యాక్టివ్ సేవాదళ్ సభ్యులున్నారు. సత్యసాయి మనకు ఇచ్చిన సిద్ధాంతాలను అంతా ఆచరించాలి. ఉత్సవాలను ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ప్రేమతో మనుషులను గెలిచారు : సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పరచుకున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాదు, అమలు చేశారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన ధైర్యాన్ని అందించారు. 140 దేశాల్లో సత్యసాయిబాబాకు భక్తులున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నారు.

సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకాశం. ఆయన ప్రేమతో మనుషులను గెలిచారు సేవలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారు. ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు నెరవేర్చింది. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్య అందించారు. చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందించారు. పాలమూరు వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారు. అనంతపురం జిల్లాతో పాటు తమిళనాడులోనూ తాగునీటి సమస్యను పరిష్కరించారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మావోయిస్టు హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకం

హిమాయత్ నగర్ : అమృత్ తెలంగాణ: ఏపీ అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో ఈ నెల 18న జరిగిన మావోయిస్టు హిడ్మా ఎన్‌కౌంటర్ ఒక బూటకమని తెలంగాణ పౌర హక్కుల సంఘం తెలిపింది. హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మడివి హిడ్మాతో పాటు మరో ఐదుగురిని భద్రతా బలగాలు హత్య చేశాయని ఆరోపించారు. హిడ్మాను పోలీసులు నిర్బంధించి, చిత్రహింసలకు గురి చేశారని, అదుపులో ఉన్న ఆయనను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టకుండా ఎలా ఎన్‌కౌంటర్ చేస్తారని ప్రశ్నించారు. నిజ నిర్ధారణ కోసం ఏపీకి వెళ్తే తమను అక్కడి ప్రభుత్వం అనుమతించడం లేదన్నారు. కార్యదర్శి నారాయణరావు మాట్లాడుతూ.. గత 22 నెలలుగా ఆపరేషన్ కగార్ పేరుతో 84 బూటకపు ఎన్‌కౌంటర్‌లలో 780 మందిని కేంద్ర ప్రభుత్వం హత్య చేసిందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని పౌర సమాజం ఖండించాలన్నారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి, ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తేనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





హాజరైన భక్తులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదివారం జిల్లా కేంద్రంలోని కైలాస నగర్‌లో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది జన్మదినోత్సవ మహోత్సవాల్లో స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలకు శుభారంభం చేశారు. అనంతరం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అన్ని కులాలు, మతాలకు అతీతంగా ప్రేమ, సేవ, మానవత్వం బాబా సందేశం. ఆయన సేవా ధ్యేయాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది," అని పేర్కొన్నారు. అదే విధంగా సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా యువతకు ప్రయోజనకరంగా ఉండే సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు భూమి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరఫున తాను కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యుడు పాయల శంకర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు లక్షలాది మందిని మానవత్వ మార్గంలో నడిపించాయి. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో ఆయన జన్మదినం ఘనంగా నిర్వహించడం విశేషం. ఆదిలాబాద్‌లో సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కోసం నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు. రిమ్స్‌లో ప్రతిరోజూ కొనసాగుతున్న అన్నదానం ఎంతోమందికి ఉపయుక్తంగా మారిందని, ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు సమాజ మార్పుకు దోహదపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆలయ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల శంకర్‌లను శాలువాలతో సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ శతాబ్ది వేడుకల్లో సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి డివైఎస్ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మార్గం చాలా గొప్పది. జోగు రామన్న





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆధ్యాత్మిక మార్గాన్ని పెంపొందిస్తూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల నిర్మాణాలకు మొదటి సారి ప్రభుత్వా నిధులను కేటాయించడం జరిగిందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.ఆదివారం పట్టణంలోని శాంతినగర్ లో సర్వర్ వార్ తోట లో నూతనంగా నిర్మించిన శ్రీ శివ పంచాయతన సహిత అభయాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా వివిధ పూజాది క్రతువుల్లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మాజీమంత్రి జోగు రామన్న కార్యక్రమాల్లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు, కలోని మహిళలు ఆయనకు మంగళ హారతులతో మేల తాళాల మధ్య గణ స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.... ఆధ్యాత్మిక మార్గం ఎంతో గొప్పదాని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభను పెంపొందించడం జరిగింది అన్నారు.

# ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ అభినందన సభకు హాజరైన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.....



ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నీ సన్మానించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు





సమావేశానికి హాజరైన ఆర్యవైశ్యులు

నిర్మల్ నవంబర్ 23 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలో ఇటీవల ఎన్నికైన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యుల అభినందన సభకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సంఘ సభ్యులు ఎమ్మెల్యే కు బుధవార్ పేట్ చౌరస్తా నుండి నాయుడివాడ వరకు బైక్ ర్యాలితో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ, సంఘ సభ్యులు తెలిపిన సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సంఘ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఆమెడ శ్రీధర్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నాయకులు మేడిసెమ్మ రాజు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, తాజామాజీ కౌన్సిలర్ సాదం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్ తో పాటు ఆర్యవశ్య సంఘ నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.



: గంగపుత్ర సంఘ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న గంగపుత్రులు

నిర్మల్ జిల్లా మామడ నవంబర్ 23 అమృత్ తెలంగాణ మామడ మండల కేంద్రంలో గంగపుత్ర సంఘ భవన కళ్యాణ మండప (షెడ్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, భూమిపూజ చేసారు. కళ్యాణ మండపం పూర్తి నిర్మాణానికి అదనపు నిధులు త్వరలో మంజూరు చేసి పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంఘ సభ్యులు ఎమ్మెల్యే గారికి శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపు రెడ్డి,ముత్యం రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నవీన్, గోవర్ధన్ రెడ్డి, రమణ, సూరి, భాస్కర్, వెంకటేశ్వర్ రావ్, శ్రీను, మల్లయ్య, రాజు, ఆశన్న, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించిన సర్పంచ్ ల రిజర్వేషన్ ప్రక్రియ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌రాజర్షి షా



సమావేశంలో హాజరైన రాజకీయ నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించిన సర్పంచ్ ల రిజర్వేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, డిఎల్పిఓ ఫణీందర్, ఎంపీడీవో లు, ఎంపిఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు.

# బీజేవైఎం యూనిటీ యాత్రకు స్వాగతం పలికిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





యూనిటీ యాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నవంబర్ 23 సర్దార్ వల్లభాయ్ పటేల్, 150వ జయంతిని పురస్కరించుకొని, 100 మంది బీజేవైఎం నాయకులు గుజరాత్‌లో ని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వరకు చేపడుతున్న "సర్దార్ ఏ150 యూనిటీ యాత్ర " జాతీయ యాత్రను ఈ రోజు హైదరాబాద్ లో ప్రారంభమైన యాత్ర ఆదివారం సాయంత్రం నిర్మల్ చేరుకుంది, ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, నిర్మల్ లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేవైఎం నాయకులను అభినందించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్రను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.


ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ,సీనియర్ నాయకులు మేడిసేమ్మ రాజు, ఆకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కరిపె విలాస్, యాతలం చిన్నారెడ్డి, నల్లా రవీందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, కుమ్మరి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి,నాయకులు గిల్లి విజయ్, భరత్, సాత్విక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఆదివారం కలెక్టర్ సమావేశమందిరంలో పుట్టపర్తి సత్యసాయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో రత్నకళ్యాణి, సేవా సమితి సభ్యులు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి తమ భక్తిని చాటారు. పలువురు మాట్లాడుతూ, సత్యసాయి సమాజానికి ఎన్నో విలువైన సేవలు చేశారని కొనియాడారు. పేదలకు విద్య, వైద్యం, త్రాగునీరు, వంటి సేవలను అందించారని వివరించారు. సేవ, ప్రేమ, కరుణ వంటి అంశాలతో సమ సమాజ స్థాపన కొరకు పుట్టపర్తి సత్యసాయి పాటుపడ్డారని వివరించారు. ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు భీమ్ సేన్, కన్వీనర్ హరి చరణ్, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురు కు నివాళులు అర్పించిన శిష్యుడు





సి ఆర్ ఆర్ ఇంటి వద్ద నూతన డిసిసి అధ్యక్షులకు పూలమాల వేస్తున్న దృశ్యం



కొమరం భీమ్ కు పూలమల వేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు గా నియమితులైన నరేష్ జాదవ్ హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కమిటీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో మావలా లో టపాకాయలు కాల్చి భారీ పూల మాల వేసి మిఠాయి తినిపించి స్వాగతం పలికారు భారీ ర్యాలీ గా ఆదిలాబాద్ పట్టణం లో వస్తూ రిమ్స్ హాస్పిటల్ ఆవరణలో గల అంబేద్కర్ కి చాకలి ఐలమ్మ కి మరియు కలక్టర్ చౌక్ లో గల కుమారం భీమ్ కి నివాళులు అర్పించిన నరేష్ జాదవ్ గురు అయినా మాజి మంత్రివర్యులు ఉమ్మడి జిల్లా మాజి డీసీసీ అధ్యక్షులు స్వర్గీయ రామచంద్ర రెడ్డి గృహానికి వెళ్లి సి ఆర్ ఆర్ ఫోటో కు పూల మాల వేసి నివాళులు అర్పించి సి ఆర్ ఆర్ నీ తలుచుకొని కన్నీరు పెట్టుకుని విలేకరులతో మాట్లాడుతూ నా గురువు సి ఆర్ ఆర్ ఆసిస్సులతో ఈ స్థాయికి వచ్చానని ఈ పదవి ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం సోనియా గాంధీ రాహుల్ గాంధి. కి. సి వేణుగోపాల్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్. సీఎం రేవంత్ రెడ్డి. పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి ధన్యవాదములు తెలుపుతూ అందరికి సాకారం తో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ సీనియర్ నాయకులు అందరికి సలహాలు తీసుకొని ముందుకు వెళ్తాను పార్టీ కార్యకర్తలకు అన్ని వెలలో అందుబాటులో ఉంటాను అని భరోసా ఇచ్చారు లక్ష్మణ్ రెడ్డి సంజీవ రెడ్డి అభిషేక్ రెడ్డి దుర్గం శేఖర్. అశోక్. రుక్మారెడ్డి. ప్రవీణ్. నాదీం. చారీ. సంజీవ్. రాంరెడ్డి. ప్రామిలా. తదితరులు పాల్గొన్నారు

# వేగవంతమైన న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం ముఖ్యమైన పాత్ర

నల్లగొండ : అమృత్ తెలంగాణ: న్యాయవ్యవస్థలో కేసుల భారాన్ని తగ్గించి వేగవంతమైన న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం (మెడియేషన్) ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని హైకోర్టు జడ్జ్ జస్టిస్ కె. లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా, మహాత్మా గాంధీ యూనివర్సిటీలోజిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా న్యాయవాదులకుద్దేశించి మధ్యవర్తిత్వం పై 5 రోజులపాటునిర్వహించే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి సమాజంలో కుటుంబ విభేదాలు, ఆస్తి వివాదాలు, వాణిజ్య కేసులు, చిన్నచిన్న వ్యక్తిగత సమస్యల కేసులను మర్ధవర్తిత్వం ద్వారా పరిష్కరించ గలిగే అవకాశం విస్తరించిందని అన్నారు. కోర్టులలో పెరిగిన కేసులను పూర్తిస్థాయిలో విచారణ చేయడానికి సమయం ఎక్కువగా పడుతుందని, అయితే మధ్యవర్తితం ద్వారా ప్రజలు కోర్టు బయటే పరస్పర అంగీకారంతో త్వరగా సమస్యలు పరిష్కరించవచ్చని, ఇది సంబంధాలను కాపాడే సమయం ఆదా చేయడమే కాకుండా, తక్కువ వ్యయంతో అందించే పద్ధతి అని, మధ్యవర్తిత్వంలోని ప్రధాన లక్ష్యం వివాదంలో గెలుపు ఓటమి కాదని పరస్పరం అర్థం చేసుకోవడం, పరిష్కారం కనుక్కోవడమని అన్నారు. మర్ధవర్తిత్వం న్యాయస్థానానికి బలం అని అన్నారు. న్యాయవాదులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలనీ, నైపుణ్యం కలిగిన శిక్షకులు ఉన్నారని, వారు చెప్పే అంశాలను ప్రతిదీ నోట్ చేసుకోవాలని, కేసులను త్వరగా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కోరారు.

# మాలల జెండా ఆవిష్కరణ



## అంబేద్కర్ కు పూలమాల సంఘం జిల్లా మాల సంగం అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ తలమడుగు మండల్ న్యూస్ మాల సంక్షేమ సంఘం సుంకిడి (గ్రామ కమిటీమండలం తలమడుగు) ఆధ్వర్యంలో సుంకిడి చౌరస్తా యందు మాలల యొక్క జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా మాల సంక్షేమ అధ్యక్షులు కొప్పుల రమేష్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ , గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న, మొట్టె కిరణ్ కుమార్, మల్లెల అశోక్ ముఖ్య అథితులుగా పాల్గొనడం జరిగింది.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు అయినటువంటి ప్రదీప్ చేత జెండా ఎగర వేయించడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి గజానన్ ,మండల కోశాధికారి ప్రకాష్, నడిపి గ్రామంలోని ప్రముఖులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకి అతీతంగా మాలలు అంత ఐక్యం గా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. యువత అంబేద్కర్ చూపిన బాట లో నడవాలని సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని తెలియజేయడం జరిగింది.

# కోట బురుజుల అక్రమ తవ్వకాలు ఆపాలి.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 23: కోట బురుజులు, వాటి పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లు, మట్టి కుప్పలు, తవ్వకాలు, భూఆక్రమణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులతో కూడిన ప్రతినిధి బృందం కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కోట బురుజుల అడుగుభాగంలోని 3 ఎకరాల 21 గుంటల ప్రభుత్వ భూమిపై అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయని, కోరుట్ల ప్రజలకు న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హామీ ఇచ్చారు. కోట బురుజుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం చేస్తామని నాయకులు ప్రకటించారు.

# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం.



జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 23: నూతనంగా నియమింపబడిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గాజంగి నందయ్య గారిని ముద్ర సీడ్స్ హైదరాబాద్ చైర్మన్ తాటిపాముల సత్యనారాయణ, రాష్ట్ర పద్మశాలి కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, మరియు జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నందయ్య గారికి సన్మానం చేసి, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

తలకొండపల్లి :అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలంతా ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.

# జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి.



జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 23:శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శేషాద్రిని రెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, ఆయన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నూతన అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంఘటన జిల్లా పోలీస్ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన పరిణామం.

# జామ మజీద్ షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలో స్థానిక జామ మజీత్ లో షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృతజ్ఞతలు తెలిపిన మండల మైనారిటి సోదరులు అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి జామ మజీద్ లో మైనారిటీ మత పెద్దలు మజీత్ కమిటీ సభ్యులు అందరూ MLA కి పూలమాల వేసిశాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల మైనారిటీ మత పెద్దలు మజీత్ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..!!

# క్రీడా మైదానం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బల్మూర్ అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని వీరంరాజు పల్లి గ్రామంలో క్రీడా మైదానం పనులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ యువకులు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని అడిగిన వెంటనే క్రీడా మైదానం ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 80 లో ఐదు ఎకరాల భూమిని క్రీడాకారుల కోరిక మేరకు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. క్రీడా మైదానం కొరకై ఒక కోటి 50 లక్షల రూపాయల ఖర్చుతో మైదానం అన్ని హంగులతో ఏర్పాటు చేయడం

# జిల్లా కలెక్టర్ కి టి యు టి ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జల సంరక్షణలో భాగంగా జాతీయస్థాయిలో నిర్వహింపబడుతున్న జలసంచై- జన భాగేదారి కార్యక్రమాన్ని అదిలాబాద్ జిల్లాలో విజయవంతం చేసినందుకుగాను జాతీయస్థాయిలో భారత రాష్ట్రపతి ద్రౌపది మురము చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి ని టి యు టి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు కలెక్టర్ చేస్తున్న సేవలను అభినందించారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచడానికి కలెక్టర్ చొరవ అభినందనీయమని, ఇదేవిధంగా విద్యారంగంలో కూడా కలెక్టర్ అనేక రకాలైన సంస్కరణలు చేపట్టారని, ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మరియు తల్లిదండ్రుల్లో చాలా మార్పులు



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ను సన్మానిస్తున్న టి యు టి ఎఫ్ ఆధ్వర్యంలో దృశ్యం

వస్తున్నాయని టి యు టి ఎఫ్ పేర్కొంది. ఇదేవిధంగా ఇకముందు ఆదిలాబాద్ జిల్లాకు మరిన్ని అవార్డు రావాలని టి యు టి ఎఫ్ కోరుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి అధ్యక్షులు బలిరాం, ఉపాధ్యక్షులు ప్రఫూల్ చందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నారాయణ, రామారావు రంగినేని, కుడ్మెత భీమ్రావు , వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై నిర్మల్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

## రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగే తారక మంత్రం

## డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు తగ్గుతాయి - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

















అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం అత్యవసరమని భావించిన నిర్మల్ జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో, రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను పాటించడం వలన మనల్ని మనం కాపాడుకోవడం తో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించ వచ్చు అని పోలీసులు స్పష్టం చేశారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఒకవేళ అలా నడిపితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

ప్రతీ ఒక్కరు రాంగ్ రూట్ లో వస్తున్న వాహనాలను ముందుగానే గుర్తించాలన్నారు.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేసే డ్రైవర్లను దూరం నుంచి గుర్తించి, వారితో సురక్షిత దూరం పాటించాలి అని తెలియ జేశారు.రోడ్డుపక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరచే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరంగా ఉండాలన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముందున్న వాహనం అకస్మికంగా బ్రేక్ వేస్తే ఢీకొనే ప్రమాదం ఉన్నందున తగినంత దూరం పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనం నడిపితే ప్రాణాలకు ముప్పే కాకుండా, కఠిన చర్యలు తప్పవని, ఇలా చేసిన వారిపై కోర్టు ద్వారా చట్ట పరమైన శిక్షలు విధించి జరిమానాలు విధించ బడుతాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు, సిబ్బంది పాల్గొని ప్రజలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి అవగాహన కల్పించారు.

# కాంగ్రెస్ జిల్లా నూతన అధ్యక్షుడికి ఘనంగా అభినందన సభ.




జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 23:జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయిన సందర్భంగా అభినందన సభలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా అనేక పర్యాయాలు కమిట్ మెంట్ తో నిబద్ధతతో సేవలు అందించారు కాబట్టి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి బాధ్యత నదన్నను వరించింది ప్రతి కార్యకర్త కష్టం నందన్నకు తెలుసు ఎవరు అసలు ఎవరు నకిలీ ఇట్టే కనిపెడ్తారు నందన్న ముందు ఎవరి ఆటలు సాగవు అని అన్నారు కార్యకర్తకు అన్యాయం జరుగుతే నందన్న ఉరుకోడు నా మాట కూడా వినడు అని అన్నారు 10 సంవత్సరాలు కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసి మళ్ళీ అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో చేరి అదే దౌర్జన్యాలు చేస్తున్నారు అని అన్నారు 10 సంవత్సరాలు రాజ్యం చేశారు కదా ఎం అభివృద్ధి చేశారు 10 సంవత్సరాలు నిద్రపోయి ఇప్పుడు జనంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదారణ చూసి అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో రాజ్యం ఎలుతామని ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు10 సంవత్సరాలు రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు ఎందుకు బిగించలేదు అని అన్నారు 15 రోజులలో మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో షెటర్లు బిగిస్తాం అని అన్నారు ఆనాడు ప్రతిపక్ష పార్టీ నేతలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో బీర్పూర్ లో నిరసన దీక్ష చేపట్టి బీర్పూర్ ధర్మపురి ప్రాంతానికి నీరు విడుదల చేయించాం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల లోనే 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించాం అని అన్నారు కార్యకర్తలను కన్నబిడ్డగా చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

జగిత్యాల నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం సహజం అని అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో రేపు రాబోయే స్థానిక సంస్థలలో జగిత్యాల నియోజకవర్గం రాష్ట్రం లోని అగ్రగామిగా నిలుస్తుంది స్థానిక సంస్థలలో అత్యధిక సీట్లు గెలుచుకునే నియోజకవర్గం జగిత్యాల నియోజకవర్గం అని అన్నారు రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక సంస్థలలో జగిత్యాల జిల్లాలోనే అధిక స్థానాలను గెలుచుకునే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం..

తిమ్మాజిపేట : అమృత్ తెలంగాణ: మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక అవకాశాలు అందిస్తుందని ప్రభుత్వ సహాయం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచికుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతే ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో స్వయం ఉపాధితో పాటు వ్యాపార రంగంలో మహిళలకు సహకారం అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ చీరలను రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హనుమకొండ జిల్లాల్లోని చేనేత కార్మికుల సంఘాలు ఇందిరా మహిళా శక్తి చొరవ కింద తయారు చేస్తున్నాయి. స్థానిక చేనేత పరిశ్రమకు ఉపాధి కల్పిస్తున్నాయి. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆధార్ కార్డు ప్రామాణికంగా పంపిణీ చేస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం అందించడం. జీరో వడ్డీ రుణాలు పంపిణీ చేస్తూ మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ పవర్ ప్లాంట్స్ కేటాయించి ఇందిరా మహిళా శక్తి మండల సమైక్య పేరుతో మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆడబిడ్డల పేరుతో ఉచితంగా ఇస్తున్నామని అన్నారు.

# వ్యక్తి పై బూతులు తిడుతూ దాడికి పాల్పడిన గుడిహత్నూర్ పిఎసిఎస్ సెక్రటరీ పై కేసు నమోదు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం అర్థ రాత్రి జరిగిన సంఘటన. మద్యం సేవించి బాధితునితో విచక్షణారహితంగా ప్రవర్తించిన నిందితుడు. అదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు

నిందితుని వివరాలు

కేంద్రే పండరి (45) s/o రాంహరి, అగ్రికల్చర్ సెక్రటరీ. మార్కెట్ యార్డ్.

శుక్రవారం రాత్రి మార్కెట్ యార్డ్ నందు జైనథ్ కు చెందిన సండే మహేష్ అనే వ్యక్తితో మద్యం సేవించి దుర్భాషలాడి గొడవకు దారితీసిలా ప్రవర్తించిన గుడిహత్నూర్ పిఎసిఎస్ సెక్రటరీ కేంద్రే పండరి పై బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని సీఐ కె నాగరాజు తెలిపారు. నిందితునిపై అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేయగా మద్యం సేవించినట్లు తెలిసిందన్నారు. మద్యం సేవించి రైతులతో హిస్టారీతిగా ప్రవర్తించే వారిపై పోలీసు చర్యలు తప్పవు అన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి..



తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: గత కొన్ని ఏళ్లుగా గ్రామ పంచాయతీని నమ్ముకుని పనిచేస్తున్న గ్రామ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామపంచాయతీ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించరు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా గ్రామ పంచాయతీని నమ్ముకుని పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని నేటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించట్లేదన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పెర్మనెంట్ చేయాలని అన్నారు. 2 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మరి చాలీచాలని వేతనాలతో పూట గడడమే కష్టంగా ఉన్న ఈ రోజులలో రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇవ్వడం వలన పంచాయతీ సిబ్బంది ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రీన్ ఛానల్ ద్వారా నెల నెల ఐదు తారీకు న వేతనాలు వచ్చే విధంగా చేసి గ్రామ పంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెలుగొండ రాములు మండల బాలరాజు, సత్యం, మైపాల్, వెంకటయ్య, జంగయ్య, రాజు, శంకర్, కృష్ణయ్య, బుచ్చన్న, ఎల్లయ్య, లక్ష్మమ్మ, నరసమ్మ, కమలమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉ ండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు.

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా



టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళ తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది. తన ఇన్ స్టాగ్రామ్ ఫోటోలలో ప్రయోగాలతో పాటు కాలానుగుణ వస్త్రధారణలతో తన ఆసక్తిని తరచుగా ప్రదర్శిస్తుంది. తళతళా మెరిసే దుస్తులతో ప్రతిసారీ డ్రీమ్ గాళ్ ని తలపిస్తుంది. మెరిసే గౌనులో ఈషా మరోసారి కళ్ళు తిప్పుకోనివ్వని ట్రీటిచ్చింది. ఈసారి జెన్నీ ప్యాక్ మన్ రాక్ ల నుండి ప్లాటినం గ్రే గౌనును ఎంచుకుంది. ఆమె ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రెప్డ్ స్లీవ్ తో ఆకట్టుకుంది. స్ట్రెయిట్ హెయిర్ నిగనిగల అందాలతో మెరిపించింది ఇషా. ఇషా గుప్తా టాలీవుడ్ కి సుపరిచితం. కానీ ఇక్కడ నటించేందుకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వలేదు. రామ్ చరణ్ వినయ విధేయ రామాలో హాట్ ఐటమ్ నంబర్ తో కట్టి పడేసినా ఆ తర్వాత కనిపించలేదు. 'జన్నత్' సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత అక్కడ బాగానే అవకాశాలు వస్తున్నాయి. కాలేజ్ డేస్ నుంచి సినిమాలంటే ఆసక్తి. దీంతో ఈషా మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎన్నో అందాల పోటీల్లో పాల్గొంది. ఫెమినా మిస్ ఇండియా పోటీల్లోనూ నెగ్గింది. చివరిగా బాలీవుడ్ లో నటిగా స్థిరపడింది. ప్రస్తుతం ప్రపంచ సుందరి పోటీలకు ఎంపికయ్యే మోడల్స్ కి ఇషా జీ శిక్షణను అందిస్తున్నారు. ఫెమీనా మిస్ ఇండియా జడ్జిగానూ ఇషా కు చాలా అనుభవం ఉంది. ఇటీవల బాబీ డియోల్ తో కలిసి 'ఆశ్రమ్ సీజన్ 2'లో ఈషా చివరిగా కనిపించింది. పలు భారీ చిత్రాలకు ఇషా గుప్తా సంతకాలు చేసింది. వాటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మల్లె చెండు ఒళ్లంతా చుట్టుకుని కలకలం రేపిన నటి

అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. కొత్తొక వింత పాతొక రోత! పాత సంవత్సరానికి భాయ్ చెప్పి కొత్త సంవత్సరానికి వెల్ కం చెప్పింది కన్నడ నటి రాగిణి ద్వివేది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఇదిగో ఇలా కొత్తగా కొంగొత్తగా తనని తాను పరిచయం చేసుకుంది. గతాన్ని తలుచుకుని సమయాన్ని వృథా చేసేందుకు రాగిణి సిద్ధంగా లేదు. భవిష్యత్ గురించి మాత్రమే ఆలోచిస్తోంది. అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఇదిగో ఇలా మల్లె చెండును ఒంటికి చుట్టుకుని, జెరీ అంచు బంగారు వర్ణం సిల్కు చీరలో దేవతా సుందరిలా మెరిసిపోతోంది. అలా పానుపుపై జేరబడి, మల్లెలను ముంజేతికి కట్టుకుని సువాసన పీలుస్తూ, అసలు రాగిణి ఇచ్చిన ఫోజ్‌లు కుర్రకారులో కలకలం రేపుతున్నాయి. పానుపుపై బంతిపూల దండల మధ్య రాగిణి రసరమ్యంగా మెరిసిపోతోంది. ఒక కొత్త సంవత్సరం, ఒక కొత్త అధ్యాయం - దానిని ఆశ - దృఢ సంకల్పంతో స్వీకరించండి! ప్రతి సూర్యోదయం ఒక కొత్త అవకాశాన్ని తెస్తుంది - దీనిని అద్భుత ప్రారంభంగా చేసుకోండి!




# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!



మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం.. అంత ఖర్చు పెట్టి సినిమా చూసినా నిరాశపరచడం లాంటి కారణాల వల్ల థియేటర్ లో సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపట్లేదు. అందుకే ఓటీటీలకు ఎక్కువ డిమాండ్ పెరిగింది. భాషతో సంబంధం లేకుండా ఓటీటీ లో వెరైటీ కంటెంట్ ఉంటే చాలు ప్రేక్షకులు విరగబడి చూసేస్తున్నారు. వెండితెర మీద అద్భుతాలు చేయాలని అనుకున్న ఔత్సాహిక కళాకారులకు కూడా ఈ ఓటీటీల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి. అందుకే ఈమధ్య ఓటీటీల్లో మంచి మంచి కంటెంట్ సినిమాలు వస్తున్నాయి. తెలుగులోనే కాదు ఇతర భాషల సినిమాలు వెబ్ సీరీస్ లు కూడా మన ప్రేక్షకులు చూస్తున్నారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com